TG/TEL/25/A3731

# నిజం
## దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-78 | పేజీలు:-4 | మంగళవారం 24-02-2026 | వెల: 2-00

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: సీఎం రేవంత్ రెడ్డి

- తెలంగాణ ప్రయోజనాలపై రాజీపడేది లేదన్న సీఎం రేవంత్
- నీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చకు రావాలని కేసీఆర్‌కు సూచన
- కాళేశ్వరం ప్రాజెక్టును వృథాగా పోనివ్వమని స్పష్టం
- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ
- దేవాదుల భూసేకరణకు రూ. 600 కోట్లు కేటాయిస్తామని ప్రకటన
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే
- భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామం




- కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు నదీ జలాలను మళ్లించేందుకు తాను మద్దతిస్తున్నానంటూ

## ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు శుభవార్త... ఆ డబ్బు నేరుగా బ్యాంక్ అకౌంట్లోకి!





- ఈపీఎఫ్ఓలోని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్ల ఆటోమేటిక్ రిఫండ్
- 31 లక్షలకు పైగా ఖాతాల్లో రూ.10,903 కోట్ల నిల్వలు
- ఆధార్ లింక్ అయిన బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ
- పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా 7 లక్షల మందికి ప్రయోజనం
- క్లెయిమ్ ఫారాలు, డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఖాతాల్లో చాలాకాలంగా క్లెయిమ్ చేయకుండా ఉన్న డిపాజిట్లను తిరిగి చందాదారులకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి క్లెయిమ్ ఫారాలు లేకుండానే, ఈ సొమ్మును నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 31 లక్షల మందికి పైగా ఖాతాదారులకు ప్రయోజనం చేకూరనుంది. కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈపీఎఫ్ఓ వద్ద ప్రస్తుతం 31.86 లక్షల ఖాతాలు నిరుపయోగంగా - మిగతా 2 లో

## శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్.. ఆ 5 రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు!

తెప్పోత్సవాల కారణంగా కొన్ని సేవలు రద్దు వివరాల కోసం పూర్తి కథనం చదవండి ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసినట్లు అడిషనల్ ఈఓ చెప్పారు



తిరుమలలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 2 వరకు జరిగే సాలకట్ల తెప్పోత్సవాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణస్వామి, శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి వారు తెప్పలపై భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల కారణంగా కొన్ని సేవలు రద్దు చేస్తున్నట్టు టీటీడీ పేర్కొంది. వివరాల కోసం పూర్తి కథనం చదవండి. తిరుమలలో ఈ నెల 26 నుండి మార్చి 2 - మిగతా 2 లో

## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం

- పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నట్లు వెల్లడి
- ఈ నెల 26 నుంచి 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం
- జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్
- జిల్లాలు, లోక్ సభ సభ్యుల వారీగా ఇన్‌ఛార్జుల నియామకం
- ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు




- ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణలో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్




- కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు
- తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ
- ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన

తన పేరుతో కొంతమంది సంస్థలను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. - మిగతా 2 లో

## పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్

### సీఎం చంద్రబాబు కొత్త విధానం....

- ఉత్తమ పనితీరు కనబరిచే వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశం
- రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి, ఫ్రెష్ లుక్ తీసుకురావాలని దిశానిర్దేశం
- ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని సూచన




- టెక్నాలజీ ఆధారిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ

ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఉద్యోగుల

## సినీ ఇండస్ట్రీలో మరోసారి కలకలం రేపిన వర్మ



- వర్మ వర్సెస్ యష్ అభిమానులు: బాక్సాఫీస్ యుద్ధానికి ముందే సోషల్ మీడియాలో సెగలు!
- 'టాక్సిక్', 'ధురంధర్-2' సినిమాలను ఉద్దేశించి వ్యాఖ్యలు
- క్రూర సత్యాల పేరుతో వర్మ చేసిన వ్యాఖ్యలపై యష్ అభిమానుల మండిపాటు

వివాదాలకు కేరాఫ్ అడ్రస్ అయిన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మరోసారి సినీ ఇండస్ట్రీలో కలకలం రేపారు. రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న - మిగతా 2 లో




## ఎమ్మెల్యే మాధవరం ఆరోపణలను ఖండించిన హైడ్రా

- సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు మారలేదని చెప్పిన హైడ్రా
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణల్లో నిజం లేదని స్పష్టీకరణ
- 2014లో నిర్ధారించిన హద్దుల ప్రకారమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి
- పేదలకు అన్యాయం, పెద్దలకు రక్షణ కల్పించే ఉద్దేశం లేదని స్పష్టత

మాదాపూర్‌లోని సున్నం చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) సరిహద్దుల్లో ఎలాంటి మార్పులు చేయడం లేదని హైడ్రా స్పష్టం చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చి అభివృద్ధి పనులు చేపడుతున్నారంటూ - మిగతా 2 లో

నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 24 - 02 - 2026

# సంపాదకీయం

## పులిని బతకనివ్వండి!



రక్తం మరిగిన పులి.. క్రూరంగా ప్రవర్తిస్తున్న పులి.. మనుషుల వెంట పడుతున్న పులి.. పశువులను చంపుతున్న పులి.. ప్రమాదకారిగా మారిన పులి... ఇలా రకరకాల పదాలు మనకీమధ్య సోషల్ మీడియాలో బాగా వినిపిస్తున్నాయి. ఈ పదాల వెనక ఎంత వాస్తవం ఉంది? ఒక కుక్కను చంపాలనుకున్నప్పుడు దాన్ని పిచ్చిదని ముద్ర వేస్తే చంపడం సులభమవుతుంది. పెద్దపులి పరిస్థితి కూడా ఇలాగే తయారైందనిపిస్తున్నది. వాటి ఆవాసాలు ధ్వంసమైపోయి అడివంటూ మిగలక పోయేసరికి దిక్కుతోచక వందల కిలోమీటర్లు నడిచి, తలదాచుకునే చోటు కోసం వెతుక్కుంటూ వస్తున్నాయి. తినడానికి తిండి లేక కాలే కడుపుతో అడవిని వెతుక్కుంటూ గ్రామాల వైపు నడిచి వస్తున్నాయి. వాటి ప్రయాణం మధ్యలో తగిలే జనావాసాలు, పంట పొలాలు, మానవ సంచారం... వాటిని మరింత ఆందోళనకు, భయానికి గురిచేస్తున్నాయి. మనిషి శాకాహారం తినగలిగి కూడా రోజూ కోట్ల కొద్దీ కోళ్ళు, మేకలను తన ఆహారం కోసం హతమారుస్తున్నాడు. మాంసాహార జీవి అయిన పెద్దపులి మాత్రం ఏం చేస్తుంది?! ఆకలి తీర్చుకోవడానికి, తనకు ఎదురైన జంతువులను వేటాడుతున్నది. తిరిగి తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. మనిషి తనకు హఠాత్తుగా ఎదురుపడితేనో లేదా తనకు హాని చేయజూస్తేనో ఆత్మరక్షణార్థం ఎదురు దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నది. రోజురోజుకూ అటవీ విస్తీర్ణం తగ్గిపోతుంటే, అడవులన్నీ పోడుగా మారిపోతుంటే, వేటగాళ్లు అడవిలో ఉచ్చులు పెట్టి విచ్చలవిడిగా అటవీ ప్రాణుల్ని చంపి తింటుంటే పులులకు తినడానికి తిండి లేక సంచారం మొదలుపెట్టాయి. ఆహార పిరమిడ్‌లో పై భాగంలో పులి ఉంటుంది, అది బతికితేనే అడవి చల్లగా ఉంటుంది, అడవిలో సమతుల్యత ఉంటుంది. పర్యావరణం నిలబడుతుంది. అలాంటి అడవుల్ని రోజురోజుకూ ధ్వంసం చేస్తూ కొంత మంది ఆ భూముల్ని ఆక్రమిస్తుంటే ఒక మంత్రేమో, ఆ భూములకు పట్టాలిస్తాను అంటాడు! అటవీ శాఖ మంత్రేమో అడవులు నరక వద్దంటాడు. ఒకే ప్రభుత్వంలో ద్వంద్వ వైఖరి ఇది. మనం తరచూ చూస్తున్న చోద్యమే!మహారాష్ట్రలోని తడోబా, ముఖ్యంగా తిప్పేశ్వర్ అటవీ ప్రాంతాల వరకు మనం వెళ్లి చూడగలిగితే అక్కడ పెరుగుతున్న రిసార్టులతో పాటు గ్రామాలకు గ్రామాలే అడవిని ఆక్రమిస్తున్న వైనం మనకు కనిపిస్తుంది. తిప్పేశ్వర్ కేవలం 150 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న చిన్న అడవి. అక్కడ ఈ పెద్దపులులు తలదాచుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. నానాటికీ కుంచించుకుపోతున్న అడవితో వాటికి నిలువనీడ లేక ప్రాదేశిక తగాదాలతో వాటిలో అవి పోరాటాలు చేసి, ఓడిన పులులు తాము తల దాచుకునే స్థలం కోసం వలసబాట పడుతున్నాయి. వందల కిలోమీటర్లు ప్రయాణించినా అవి బతకడానికి అడవంటూ మిగిలితే కదా! ఒక పులి 600 కిలోమీటర్లు ప్రయాణించి రాజమండ్రి పరిసరాలకు చేరుకున్న వైనం మీరు వినే ఉంటారు! సురక్షితంగా మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆ పులిని విశాఖ జూకు తరలించిన విషయం విని సంతోషించాను. ఎందుకంటే దాన్ని రక్తం మరిగిన పులి అనో.. ప్రమాదకారి అనో ముద్ర వేసి చంపలేదు.ఇప్పుడు పడుతున్న ఆందోళన అంతా జనగామ, సిద్దిపేట ప్రాంతాల్లో తిరుగుతున్న పులి గురించి. దానినే ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియాలో ప్రమాదకారి అని, రక్తం మరిగిన పులి అని రకరకాలుగా ఆకతాయితనంతో దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకసారి ఆ పులిని ప్రమాదకారిగానో లేదా మనుషుల్ని తినేదిగానో ముద్ర వేస్తే దాని కథ ముగిసిపోయినట్టే! మత్తు తూటాతో నిద్రపుచ్చి పెద్దపులిని సంరక్షించాల్సిన చేతులే, దాన్ని పట్టుకోవడం మా వల్ల కాదు అని చేతులెత్తేస్తే... రేపు జరగబోయేది ఇదే!ఈ మధ్య మహారాష్ట్ర అసెంబ్లీలోనైతే ఒక మంత్రి చిరుత పులి వేషంలో వచ్చి, 'అవి జన జీవనానికి ఆటంకం కలిగిస్తున్నాయి, వాటిని చంపేయండి' అని బహిరంగంగా అనడం ఆందోళనకరం. నిజంగా వాటిపై ఏదో ఒక ముద్ర వేసి చంపే హక్కు మనిషికి ఉందా? ఈ భూమిపై ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా బతికే హక్కు ఉంది. కానీ మనిషి ఏదో ఒక ముద్ర వేసి వాటిని చంపజూడడం ఎంతవరకు న్యాయం? వాటి నోటికాడి కూడు లాగేసుకుంటూ వాటి ఆవాసాలను ధ్వంసం చేశాక ఆ అసహాయ జీవులు మాత్రం ఏం చేస్తాయి? వీధి కుక్కలు, కోతుల గురించి మాట్లాడే జంతు ప్రేమికుల గొంతు, పులి పట్ల ఎందుకు మూగబోయింది? కుక్కలు, కోతులు మాత్రమే జంతువులా? మనిషి వల్ల రోజూ అనేక రకాల జీవజాతులు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోతున్నాయి.పులి ఠీవికి, రాజసానికి, అందమైన మేని ఛాయకు పెట్టింది పేరు. అన్నిటికంటే ముఖ్యంగా స్వేచ్ఛకు ప్రతీక. దానిని జూలలో సంరక్షణ పేరిట బంధించకండి. స్వేచ్ఛగా అడవులలో తిరగనివ్వండి. పులి అడుగుల సవ్వడి వినిపించని అడవులు శ్మశానంతో సమానం. ఆ అందమైన జంతువును బతకనివ్వండి. అడవిని సంరక్షించాలని, జంతువుల్ని రక్షించాలని కలలు కని ఫారెస్ట్ ఆఫీసర్లుగా మారిన నిజాయితీ గల అటవీశాఖ ఉద్యోగులకు ఆయుధాలు ఇవ్వండి, అడవుల విస్తీర్ణాన్ని కాపాడండి. కవ్వాల్, నల్లమల అడవుల్లో పులిగర్జన వినిపించనీయండి!!

## ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు శుభవార్త... ఆ డబ్బు నేరుగా బ్యాంక్ అకౌంట్లోకి!

**మొదటిపేజీ తరువాయి** – (ఇన్‌ఆపరేటివ్) ఉన్నాయని, వాటిలో మొత్తం రూ.10,903 కోట్లు ఉన్నాయని అధికారులు గుర్తించారు. మూడేళ్లకు పైగా ఎలాంటి లావాదేవీలు జరగని ఖాతాలను నిరుపయోగంగా పరిగణిస్తారు. వీటిలో కొన్ని ఖాతాలు 20 ఏళ్లకు పైబడినవి కూడా ఉన్నాయి. ఈ కొత్త విధానాన్ని అమలు చేయడానికి త్వరలోనే పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. తొలి దశలో భాగంగా, 7.11 లక్షల ఖాతాదారులకు ఈ సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా రూ.1,000 లోపు మొత్తాలు ఉన్న ఖాతాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈపీఎఫ్ఓ వద్ద ఉన్న ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతా వివరాల ఆధారంగా ఈ మొత్తాన్ని ఆటోమేటిక్‌గా జమ చేస్తారు. దీనివల్ల డాక్యుమెంట్ల సమర్పణ భారం తప్పుతుంది. పైలట్ ప్రాజెక్టు విజయవంతమైన తర్వాత, మిగిలిన 25 లక్షల ఖాతాదారులకు కూడా ఈ ఆటోమేటిక్ రీఫండ్ విధానాన్ని విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. చిన్న మొత్తాల కోసం కూడా క్లెయిమ్ ప్రక్రియను సులభతరం చేసి, ఉద్యోగులకు ఆర్థికంగా ఊరట కల్పించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశం.ద

## ఎమ్మెల్యే మాధవరం ఆరోపణలను ఖండించిన హైడ్రా

**మొదటిపేజీ తరువాయి** – కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించింది. చెరువు అభివృద్ధి పనులను అత్యంత శాస్త్రీయంగా, పారదర్శకంగా చేపడుతున్నామని, ఇందులో ఎవరికీ అనుమానాలు అవసరం లేదని ఒక ప్రకటనలో పేర్కొంది. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్‌ను 2014 మే నెలలోనే నిర్ధారించారని, ఆ సరిహద్దుల మేరకే ప్రస్తుతం పనులు చేపడుతున్నామని హైడ్రా వివరించింది. ఈ పనుల్లో పేదలకు అన్యాయం చేయడం గానీ, పెద్దలను కాపాడటం గానీ జరగడం లేదని తేల్చిచెప్పింది. ఒకప్పుడు ఆక్రమణలకు గురై కేవలం 14 ఎకరాలకు కుచించుకుపోయిన ఈ చెరువును, 2014లో ఇరిగేషన్ శాఖ నిర్ధారణ ప్రకారం 31 ఎకరాలకు విస్తరించిన విషయాన్ని గుర్తుచేసింది. ఇరిగేషన్, రెవెన్యూ వంటి సంబంధిత శాఖల సమన్వయంతోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని తెలిపింది. సోమవారం సున్నం చెరువును సందర్శించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, అక్కడే ఉన్న ఇరిగేషన్ అధికారులు వాస్తవాలను వివరించారని హైడ్రా పేర్కొంది. 2014లో ఇరిగేషన్ శాఖ నిర్ణయించిన జియో కో-ఆర్డినేట్స్ (అక్షాంశాలు, రేఖాంశాలు) ప్రకారమే ఎఫ్‌టీఎల్ సరిహద్దులను గుర్తించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని స్పష్టం చేసింది. చెరువు ఎఫ్‌టీఎల్ సరిహద్దులు శాశ్వతమైనవని, వాటిని మార్చే ప్రసక్తే లేదని హైడ్రా తన ప్రకటనలో పునరుద్ఘాటించింది. ఈ విషయంలో అనవసర అపోహలు సృష్టించవద్దని కోరింది. చెరువు అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేసింది.

## సినీ ఇండస్ట్రీలో మరోసారి కలకలం రేపిన వర్మ

**మొదటిపేజీ తరువాయి** – 'టాక్సిక్', ఆదిత్య ధర్ తెరకెక్కిస్తున్న 'ధురంధర్-2' చిత్రాల మధ్య జరగబోయే బాక్సాఫీస్ పోరును ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ రెండు సినిమాల పోటీని 'డేవిడ్ వర్సెస్ గోలియత్' యుద్ధంతో పోల్చిన ఆర్జీవీ, భారీ బడ్జెట్‌ల కంటే కథలోని తెలివితేటలే గెలుస్తాయని తనదైన శైలిలో విశ్లేషించారు. అయితే 'టాక్సిక్' వంటి మాస్ సినిమాలు ప్రేక్షకులను మూర్ఖులుగా భావిస్తాయని, అదే 'ధురంధర్-2' వంటి చిత్రాలు మెదడుకు పని చెబుతాయని ఆయన చేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. సినిమా మేకింగ్‌లో ఉండే 'క్రూర సత్యాల' పేరుతో వర్మ చేసిన విమర్శలు కన్నడ సినీ అభిమానుల్లో అగ్గి రాజేశాయి. వందల కోట్ల బడ్జెట్‌తో హీరోలను దేవుళ్లుగా చూపించడం, ఫిజిక్స్‌కు సంబంధం లేని ఫైట్లు, చెవులు పగిలే బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్‌తో ఈలలు వేయించడాన్ని ఆయన తప్పుబట్టారు. ముఖ్యంగా 'కేజీఎఫ్-2' వంటి సినిమాలు మాస్‌లోని 'డంబ్‌నెస్'ను టార్గెట్ చేశాయని, కానీ తక్కువ బడ్జెట్‌తో వచ్చి భారీ వసూళ్లు సాధించిన 'ధురంధర్' ప్రేక్షకులు మేధావులని నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలతో ఆగ్రహించిన యష్ అభిమానులు సోషల్ మీడియాలో వర్మపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. వివాదం ముదరడంతో వెంటనే స్పందించిన ఆర్జీవీ, 'రాక్షసులందరికీ నా సమాధానం ఇదే' అంటూ మరో పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. తాను కేవలం రెండు రకాల సినిమా శైలుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మాత్రమే చెప్పానని, ఏ ఒక్కరినీ వ్యక్తిగతంగా కించపరచడం తన ఉద్దేశం కాదని స్పష్టం చేశారు. అంతేకాకుండా మార్చి 19న థియేటర్లలో లైట్లు ఆరిపోయినప్పుడు అసలు సిసలు 'భారతీయ సినిమా' ఏదో తేలిపోతుందని వ్యాఖ్యానించారు. వర్మ వివరణతో ప్రస్తుతానికి వివాదం సద్దుమణిగినట్లు కనిపిస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మాత్రం పోటీ రసవత్తరంగా మారనుంది.

# నీటి హక్కులపై రాజీ ప్రసక్తే లేదు: సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి** – చేస్తున్న విమర్శల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. ఆదివారం ములుగు జిల్లాలో దేవాదుల ప్రాజెక్టుపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. నీటి సమస్యలపై చౌకబారు ఆరోపణలు చేస్తూ ప్రజలకు సంబంధించిన అంశాలను రాజకీయం చేయవద్దని బీఆర్ఎస్ నేతలకు హితవు పలికారు. అవసరమైతే తాము పొరుగు రాష్ట్రాలతో చర్చిస్తామని, కానీ తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో వెనకడుగు వేయబోమని అన్నారు. గోదావరి జలాల అంశంపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేసీఆర్, హరీశ్ రావు తమ విలువైన సలహాలు ఇవ్వాలని సూచించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదాలు ఉండేవి కావని సీఎం చురకలంటించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేసి, ఇతర ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడంతో కాళేశ్వరం నుంచి నీటిని లిఫ్ట్ చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. "కాళేశ్వరం వారి సొంత ఆస్తి కాదు. అది ప్రజల డబ్బు. దాన్ని వృథాగా పోనివ్వం. తిరిగి వినియోగంలోకి తెస్తాం" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నిధుల కొరత ఉన్నప్పటికీ, రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 6,000 కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు పెరిగిందన్నారు. భూసేకరణ కోసం జూన్ 2 లోగా రూ. 600 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. అన్ని ప్రాజెక్టుల భూసేకరణకు ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి, గ్రీన్ ఛానల్ ద్వారా పరిహారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

## శ్రీవారి భక్తులకు బిగ్ అలర్ట్.. ఆ 5 రోజుల పాటు ఆర్జిత సేవలు రద్దు!

**మొదటిపేజీ తరువాయి** – సాలకట్ల తెప్పోత్సవాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లుచేస్తోంది. ఇందులో భాగంగానే శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవాల ట్రయల్ రన్ నిర్వహించింది. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఏర్పాట్లను పరిశీలించారు. తెప్పోత్సవాలకు తెప్పలను పూర్తిగా సిద్ధం చేసామన్నారు. ఇంజినీరింగ్, విద్యుత్, ఆలయ అధికారులతో కలిసి తెప్ప సామర్థ్యాన్ని పరిశీలించినట్లు చెప్పారు.

### ఐదు రోజుల్లో దర్శనం ఇలా

ఐదు రోజుల పాటు తిరిగే శ్రీవారి తెప్పోత్సవాల్లో తొలిరోజు శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్ర మూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి వారు తెప్పలపై విహరిస్తారని అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి వివరించారు. చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పలపై భక్తులకు దర్శనమి స్తారన్నారు. మొదటి మూడు రోజులు మూడు సార్లు, 4వ రోజు ఐదు సార్లు, చివరిరోజు ఏడు సార్లు తెప్పలపై ఉత్సవమూర్తులు విహరించి భక్తులను అనుగ్రహిస్తారని చెప్పారు. తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్ర దీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసినట్లు అడిషనల్ ఈఓ చెప్పారు.

## తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతం.. పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం



**మొదటిపేజీ తరువాయి** – జనసేన తెలంగాణ విభాగం ప్రకటన విడుదల చేసింది. సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. జనసేన పార్టీ 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో పార్టీని 'ఉద్యమి' సభ్యత్వ నమోదు కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లి, సంస్థాగతంగా బలోపేతం చేయడానికి జిల్లాలవారీగా కొంతమంది నాయకులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలను అప్పగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నూతనంగా ఏర్పడిన మూడు కార్పొరేషన్‌లకు వేర్వేరు ఇన్‌ఛార్జులను నియమించారు. జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొంగునూరి మహేందర్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ నాయకులు రాధారాం రాజలింగం, కావ్య మండపాక, శిరీష పొన్నూరి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షిస్తారని ఆ ప్రకటనలో జనసేన పార్టీ తెలిపింది. ఆయా పార్లమెంట్ పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాల బాధ్యతను రసువుకు నాయకులకు అప్పగించారు.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్... సీఎం చంద్రబాబు కొత్త విధానం

పనితీరు ఆధారంగా వారికి వెయిటేజ్ ఇవ్వాలని, ఉత్తమ పనితీరు కనబరిచే వారిని గుర్తించి ప్రభుత్వం తరపున అభినందన లేఖలు పంపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే ఈ నూతన విధానాన్ని ప్రకటించారు. క్షేత్రస్థాయిలో ప్రజల మన్ననలు పొందుతూ, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పనితీరు సరిగా లేని వారిని గుర్తించి ప్రేరణ కల్పించడంతో పాటు, బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసించడం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు సైతం ఏకీభవించారు. "ప్రతి నెలా ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను గుర్తించి, వారికి అభినందన లేఖలు పంపాలి. ఈ ప్రశంసలను వారి సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలి. ఇది వారి కెరీర్‌కు దోహదపడుతుంది," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులను అభినందించడంలో ఒక కొత్త అధ్యాయమని, దీని ద్వారా పాలనలో మరింత సానుకూల మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు.

### ఆసుపత్రులు, దేవాలయాలపై ప్రత్యేక దృష్టి

వైద్యారోగ్యం, దేవదాయ శాఖల పనితీరుపై సమీక్షిస్తూ సీఎం పలు కీలక సూచనలు చేశారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులను చేయండి. పారిశుద్ధ్యం, వైద్య పరికరాల నిర్వహణపై ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలి. ఏ ఆస్పత్రిలోనూ వైద్యుల కొరత ఉండకూడదు. అవసరమైన చోట తక్షణం నియామకాలు చేపట్టేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోండి" అని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే, దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూడాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు.

### రెవెన్యూకు ఫ్రెష్ లుక్.. టెక్నాలజీతో అవగాహన

రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే స్పష్టమైన మార్పు కనిపించాలి. ఈ శాఖకు ఒక ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం ఉంది. రీ-సర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించాలి. రెవెన్యూ సేవలను పూర్తిగా ఆటోమేషన్ పరిధిలోకి తెస్తాం. ఎవరైనా అవినీతికి పాల్పడితే ఏసీబీని రంగంలోకి దించాల్సి వస్తుంది. సరిగా పనిచేయని తహసీల్దార్లను పక్కనపెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దు" అని హెచ్చరించారు. అదేవిధంగా, తాగునీటి సరఫరాలో నాణ్యతను కాపాడాలని, ఎప్పటికప్పుడు నీటి నమూనాలను పరీక్షించాలని ఆదేశించారు. ల్యాబ్‌లు అందుబాటులో లేని ప్రాంతాల్లో మొబైల్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ఆడిట్ నిర్వహించి, నివారణ చర్యలు చేపట్టాలని రవాణా శాఖకు సూచించారు. ప్రభుత్వం టెక్నాలజీ సాయంతో అందిస్తున్న సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు మీ-సేవ కేంద్రాలు, డ్వాక్రా సంఘాల ద్వారా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో రెవెన్యూ, వైద్యారోగ్యం, దేవదాయ, రవాణా, పట్టణాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారతదేశంలోనే కాదు.. ఈ దేశాల్లోనూ వినాయకుడికి ఆలయాలు ఉన్నాయ్..!

భారతదేశంలోని అతిపెద్ద పండుగలలో వినాయక చవితి ఒకటి. విజ్ఞానం, విజయం, అదృష్టానికి వినాయకుడు ఆదిదైవం. పనిలో అడ్డంకులను తొలగించి శ్రేయస్సు అందించే దేవుడిగా గణపతిని పూజిస్తారు. ప్రతి సంవత్సరం వినాయక చవితి పండుగను దేశ ప్రజలు ఎంతో వైభవంగా, ఉత్సాహంతో, భక్తితో జరుపుకుంటారు. కుల మతం భేదం లేకుండా హిందూవులతో పాటు ముస్లింలు కూడా కలిసిఉండి ఈ పండుగను జరుపుకుంటారు. వినాయక చవితి రోజున దేశంలోని ప్రముఖ గణేష్ ఆలయాలు అంగరంగ వైభవంగా అలంకరించబడతాయి. ఉదాహరణకి ముంబయిలోని సిద్ధివినాయక దేవాలయం, మహారాష్ట్రలోని అష్టవినాయక దేవాలయం, కేరళలోని మయూర్ మహాగణపతి దేవాలయం, గణేష్ టోక్ టెంపుల్ గంగ్‌టక్, తమిళనాడులోని పిల్లయార్ టెంపుల్, ఆంధ్రప్రదేశ్‌లోని కాణిపాకం గణపయ్య, త్రినేత్ర గణేష్ రణతంబోర్ వంటి ఆలయాలు ప్రసిద్ధి పొందాయి. మన దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా వినాయకుడిని దేవుడిగా పూజిస్తారు.







### పిళ్లయార్ టెంపుల్, శ్రీలంక

తమిళంలో వినాయకుడిని పిళ్లయార్ అంటారు. శ్రీలంకలో అరియాలై సిద్ధివినాయకర్ దేవాలయం, కటరగామ దేవాలయం ముఖ్యమైనవి. శ్రీలంక భక్తులతో పాటు భారతదేశం నుంచి కూడా భక్తులు ఇక్కడికి వస్తారు.

### సూర్యవినాయక దేవాలయం, నేపాల్

నేపాల్, భారతదేశానికి పక్కనే ఉన్న దేశం. అత్యధిక హిందువులు నివసించే దేశంలో భక్తపూర్ జిల్లా, ఖాట్మండు సరిహద్దులో సూర్యవినాయక దేవాలయం ఉంది. ఇది ఖాట్మండులోయిలోని నాలుగు ప్రసిద్ధ గణేశ దేవాలయాలలో ఒకటి. జలవినాయక గణేష దేవాలయం కూడా ఇక్కడ ప్రాచుర్యం పొందింది.

### సితి వినాయగర్ టెంపుల్, మలేషియా

మలేషియాలోని సెలంగోర్‌లోని పెటాలింగ్ సమీపంలో ఈ ఆలయం ఉంది. పీజే పిళ్లైయార్ దేవాలయం అని కూడా పిలుస్తారు. ముఖ్యంగా తమిళ ప్రజలు ఎక్కువగా పూజలకు వస్తారు.

### గణేశ దేవాలయం, థాయిలాండ్

ఇక్కడ గణేశుడి విగ్రహాలు చాలానే ఉన్నాయి. హువాయ్ క్వాంగ్ స్క్వేర్‌లోని గణేశ దేవాలయం ప్రముఖమైంది.. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన గణేశ విగ్రహం కూడా ఇక్కడ ఉంది. ప్రతి సంవత్సరం లక్షలాది భక్తులు ఈ విగ్రహాన్ని దర్శించేందుకు వస్తారు.

### సెల్వవినాయకర్, నెదర్లాండ్స్

డెన్ హెల్డర్‌లో ఉన్న శ్రీ వరతరాజ సెల్వవినాయకర్ ఆలయం యూరోప్‌లో ప్రసిద్ధి చెందింది. 1991లో శ్రీలంక నుంచి వచ్చిన తమిళులు దీన్ని నిర్మించారు. హిందూయిజం ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందేందుకు ఈ ఆలయం సేవలందిస్తోంది.

### బ్రహ్మ వినాయకుడు, మయన్మార్

హిందూ విశ్వాసం ప్రకారం వినాయకుడు మొదటి పూజలందుకునే దేవుడు. కానీ, మయన్మార్‌లో గణేషుడిని బ్రహ్మదేవుడిగా భావిస్తారు. ఈ దేశంలో గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.

### ఇండోనేషియాలో ఆలయాలు..

ఇండోనేషియా ముస్లిం దేశం. ముస్లిం దేశమైనప్పటికీ గణపతిని ఇక్కడ గౌరవిస్తారు. బాలి దీవిలో అనేక గణపతి ఆలయాలు ఉన్నాయి. ప్రతి విద్యాసంస్థ, నిర్మాణ సంస్థల్లో వినాయక విగ్రహాలు ఉంటాయి. ఇండోనేషియా కరెన్సీ నోటుపై కూడా గణపతి బొమ్మ ఉంది. ఇక్కడ గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుపుతారు.

### మహావల్లభ వినాయక దేవాలయం, అమెరికా

అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో వినాయక ఆలయం ఉంది. మహావల్లభ వినాయక దేవాలయాన్ని నిర్మించారు. ఈ ఆలయాన్ని ఫ్లషింగ్ టెంపుల్‌గా పిలుస్తుంటారు. ఈ దేశంలోనూ అనేక ప్రదేశాల్లో దేవాలయాలు సైతం ఉన్నాయి.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి

డా. సత్యం శ్రీరంగం.



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 23:** నూతనంగా ఏర్పడిన సైబరాబాద్ ను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సోమవారం రోజు మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు. కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లని, కూకట్ పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాల అరికట్టాలని, రోడ్ల మరమత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## ప్రభాస్, అల్లు అర్జున్‌తో రాజమౌళి తదుపరి చిత్రం.. భారీ మల్టీస్టారర్



**నిజం న్యూస్ ఫిబ్రవరి 23:** దర్శకుడు రాజమౌళి తన తదుపరి చిత్రంగా ప్రభాస్, అల్లు అర్జున్లను కలిపి ఒక భారీ మల్టీస్టారర్ సినిమా చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మహేష్ బాబుతో 'వారణాసి' సినిమా చేస్తున్న రాజమౌళి, ఈ సినిమా తర్వాత ఈ ప్రాజెక్ట్ను పట్టాలెక్కించే అవకాశం ఉంది. 'త్రిబుల్ ఆర్' తర్వాత మరోసారి ఇండస్ట్రీ రికార్డులను బద్దలు కొట్టేలా సినిమా తీయాలని ఆయన ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ ఈ విషయాన్ని సూచనప్రాయంగా తెలిపినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ సినిమాలో వీరిద్దరూ హీరోలుగా ఉంటారా లేదా అనేది తెలియాల్సి ఉంది. 'వారణాసి' సినిమా విజయంపై కూడా ఈ ప్రాజెక్ట్ ఆధారపడి ఉందని తెలుస్తోంది.



## హైదరాబాద్‌లో భారీ వర్షం

- ఖైరతాబాద్,
- జూబ్లీహిల్స్,
- మాదాపూర్,
- కొండాపూర్,
- ఎల్బీనగర్,
- కూకట్‌పల్లి,
- ఉప్పల్,
- మాసబ్‌ట్యాంక్,
- అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షం.

రోడ్లన్నీ జలమయం అవ్వటంతో ఇబ్బందిపడుతున్న వాహనదారులు

# పార్టీల పంచాయితీలకు జర్నలిస్టులను బలి చేస్తారా

అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగాలి..

టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ కేపి

కలెక్టరేట్ వద్ద ధర్నాకు తరలిన

షాద్ నగర్ జర్నలిస్టులు

జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున

హాజరైన జర్నలిస్టులు

డిఆర్ఓ సంగీతకు వినతి పత్రం

అందజేసిన జర్నలిస్టులు

జీవో సవరణ అయ్యేంతవరకు జిల్లా అక్రిడియేషన్ కమిటీ వేయొద్దని డిపిఆర్ఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పణ

జర్నలిస్టులకు సంఘీభావం తెలిపిన సిపిఐ నేత పానుగంటి పర్వతాలు





**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 23:** రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పంచాయతీలకు జర్నలిస్టులను బలి చేయొద్దు.. అక్రిడియేషన్ కార్డుల ప్రక్రియను నిరంతరం చేపట్టాలి.. గుర్తింపు లేని జర్నలిజం ఎందుకు.. ఎవరిని ఇబ్బంది పెట్టేందుకు ఈ నిర్ణయం.. అంటూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి ఖాజాపాషా (కేపి) ప్రశ్నించారు. అక్రిడియేషన్ కార్డులలో కోత విధించడంపై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు శేరీబాయి గణేష్, సైదులు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘు, కౌన్సిల్ సభ్యులు, సురేష్ ఎండి ఖాజా పాషా, జిల్లా నాయకులు సుదర్శన్, ఎలికట్ట శ్రీశైలం తదితరులు హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉన్న ఒక్క గుర్తింపు కార్డును తొలగిస్తే ఇక వారికి ప్రయోజనం ఏముంటుందని? ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అర్హత లేని వారికి కార్డులు ఇవ్వమంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న వారిని సైతం పక్కన పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ నిర్ణయం కారణంగా 20 నుంచి 30 సంవత్సరాల పాటు పనిచేస్తున్న పాత్రికేయులు కూడా గందరగోళంలో పడ్డారని, తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే దీనిపై స్పందించి అర్హత ఉన్నవారికి అందజేయాలని కోరారు. లేదంటే ఊరుకునేది లేదని ఆందోళన మరింత పెద్దది అవుతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఉన్న ప్రచండ యుద్ధాన్ని జర్నలిస్టులపై ప్రయోగించోదని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమస్యపై వెంటనే స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జీవోలు సవరించాలని లేదా రద్దు చేయాలని పాత విధానం ప్రకారమే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి డిఆర్ఓ సంగీతకు వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం జిల్లా నాయకులతోపాటు డిపిఆర్ఓ ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. అదేవిధంగా అక్రిడియేషన్ జిల్లా కమిటీ ఏర్పాటుకు ముందే ప్రభుత్వ నిబంధనలు సవరణ జరగాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పనుగంటి పర్వతాలు తదితరులు పెద్ద ఎత్తున జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేస్తూ అక్రిడేషన్ కార్డులను వెంటనే రాతగల జర్నలిస్టులకు మంజూరు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని తెలిపారు. భారీగా తరలిన జర్నలిస్టులు.. అక్రెడియేషన్ కార్డులపై ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు షాద్ నగర్ మంచి భారీ ఎత్తున జర్నలిస్టులు తరలారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు జర్నలిస్ట్ కేపీ, టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాహనాలలో ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తరలి వెళ్లారు. షాద్ నగర్ జర్నలిస్టులు లక్కాకుల రమేష్ కుమార్, ఎలికట్ట శ్రీశైలం, రంగనాథ్, బూర్గుల రమేష్, మల్చలం రమేష్, నరసింహారెడ్డి, రాకేష్, సాయినాథ్ రెడ్డి, జగన్, రవితేజ, రాకేష్, దర్శనం శంకర్, జగన్, ధరంపాల్ సింగ్, షకీల్, రియాజ్, ఆవుల రమేష్, సిటీ కేబుల్ శివ, సికె న్యూస్ శేఖర్, కేశంపేట విలేకరులు నరేందర్, భాస్కర్, రాజశేఖర్, నరేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి మాటున మోసాలు యువతులు అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనార్ హెచ్చరిక




హైదరాబాద్ **నిజం న్యూస్ ఫిబ్రవరి 23:** నగరంలో పెళ్లి పేరుతో జరుగుతున్న మోసాలు ఆందోళన కలిగిస్తున్నాయని సజ్జనార్ హెచ్చరించారు. ప్రస్తుతం యువతులనే లక్ష్యంగా చేసుకుని కొందరు కేటుగాళ్లు పక్కా ప్రణాళికలతో మోసాలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రేమ వివాహాలు కావొచ్చు, పెద్దలు కుదిర్చిన సంబంధాలు కావొచ్చు... పెళ్లి పీటలు ఎక్కే వరకు తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పెళ్లి పేరుతో ట్రాప్ మొదట సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, తర్వాత నిశ్చితార్థం జరిపించుకుని విశ్వాసం సంపాదిస్తారని సీపీ వివరించారు. "ఎలాగూ పెళ్లే కదా" అంటూ చనువు పెంచి, ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తూ శారీరకంగా లోబడేలా ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. అనంతరం తమ అసలు రంగు బయటపెట్టి, భారీ మొత్తంలో డబ్బు లేదా అదనపు కట్నం డిమాండ్ చేస్తూ పెళ్లి రద్దు చేస్తామని బెదిరింపులకు దిగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. ఫిర్యాదులకు వెనుకడుగు వేయొద్దు నిశ్చితార్థం జరిగిపోయి, బంధుమిత్రులందరికీ విషయం తెలిసిపోయిన తర్వాత పెళ్లి ఆగిపోతే పరువు పోతుందనే భయంతో చాలామంది ఫిర్యాదు చేయడంలో వెనుకడుగు వేస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఇదే అదనుగా భావిస్తున్న మోసగాళ్లు మరింతగా వేధింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. పరువు కోసం మౌనంగా ఉంటే జీవితాంతం నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.సంబంధం కుదిరిందని గుడ్డిగా నమ్మొద్దు పెద్దలు కుదిర్చిన సంబంధం అయినా సరే, అబ్బాయి ప్రవర్తన, అలవాట్లు, స్నేహితుల గురించి పూర్తిగా ఆరా తీయాలని సూచించారు. పెళ్లికి ముందే ఏకాంతంగా కలవాలని, శారీరక సంబంధానికి ఒత్తిడి తెస్తే కచ్చితంగా అనుమానించాలన్నారు. డబ్బు డిమాండ్ చేసినా, బ్లాక్ మెయిల్ చేసినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. షీ టీమ్స్‌కు పెరుగుతున్న ఫిర్యాదులు ఇటీవల పెళ్లి మోసాలపై ఎఎవతీఘఘిఃఃః వాష్ట్రవ ఎఘఎం కు ఫిర్యాదులు పెరుగుతున్నాయని అధికారులు వెల్లడించారు. మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న వారు ఎలాంటి భయం లేకుండా ముందుకు రావాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు. బాధితుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.ఇలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555 కు లేదా అత్యవసర సేవల కోసం డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. యువతుల భద్రతే తమ ప్రాధాన్యత అని పోలీసులు స్పష్టం చేశారు.

## హైదరాబాద్ టూ గోవా కేవలం 8 గంటల్లోనే గ్రీన్ ఫీల్డ్ హైవేకు గ్రీన్ సిగ్నల్

**నిజం న్యూస్ హైదరాబాద్, ఫిబ్రవరి 23:** హైదరాబాద్ నుంచి గోవాకు టూరిస్టులు పెద్ద సంఖ్యలో వెళ్తుంటారు. ప్రస్తుతం రోడ్డు మార్గంలో వెళ్లాలంటే 18 గంటల వరకు సమయం పడుతుంది. రానున్న రోజుల్లో ఈ ప్రయాణ సమయం సగానికి సగం తగ్గనుంది. దీనికి కారణం గ్రీన్ ఫీల్డ్ హైవే అని చెప్పవచ్చు. హైదరాబాద్ నుంచి గోవాకు ఇక కేవలం 8 గంటల్లోనే చేరుకోవచ్చు. అవును.. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో గోవాకు చేరుకోవాలంటే 15 నుంచి 18 గంటల సమయం పడుతుంది. కానీ గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే కేవలం 8 గంటల్లోనే చేరుకోవచ్చన్నమాట. ప్రయాణ సమయం సగానికి సగం తగ్గనుంది. ఈ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా కేంద్ర ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. భారత్ మాల పరియోజన కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు సిద్ధమైంది. ఇప్పటికే భూసేకరణ పనులను వేగవంతం చేసింది. ఇప్పటికే బెలగావి-రాయచూర్ మధ్య భూసేకరణ పనులు పూర్తవ్వగా.. సివిల్ పనులు కూడా మొదలయ్యాయి. గోవా వెళ్లేవారికి తగ్గనున్న సమయం హైదరాబాద్ నుంచి గోవాకు వేలమంది టూరిస్టులు వెళ్తూ ఉంటారు. గోవాలోని బీచ్‌లు, అక్కడి సందర్శనీయ ప్రాంతాలను చూసేందుకు వెళు ్తంటారు. ప్రస్తుతం రైల్వే, విమాన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఇక రోడ్డు మార్గంలో వెళ్లే సౌకర్యం ఉన్నా ఎక్కువ సమయం పడుతుంది. దీంతో పాటు పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఎకనామిక్-10 కారిడార్ నిర్మించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. పనాజీ-బెలగావి-రాయచూరు-హైదరాబాద్ మార్గంలో ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ఉండనుంది. ప్రస్తుతం పనాజీ-హుబ్లీ- కొప్పల్-రాయచూర్-మహబూబ్ నగర్-హైదరాబాద్ మార్గంలో హైవే ఉండగా.. దీనికి ప్రత్యామ్నాయంగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. రూ.12 వేల కోట్లతో ప్రాజెక్ట్ రూ.12 వేల కోట్లతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నారు. ఇది పూర్తయితే తెలంగాణ నుంచి గోవా, కర్ణాటకకు కనెక్టివిటీ మరింత పెరగనుంది. మొత్తం నాలుగు లైన్ల యాక్సెస్ కంట్రోల్డ్ రోడ్డును ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్నారు. హ్యామ్ విధానంలో దీనిని నిర్మిస్తుండగా.. ఈ కారిడార్ వల్ల సరుకు రవాణా మెరుగవ్వడంతో పాటు పర్యాటకం, రవాణా మెరుగుపడనుంది. హైదరాబాద్-గోవా మధ్య ప్రస్తుతం 700 కిలోమీటర్ల దూరం ఉంది. ఈ కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే కంప్లీట్ అయితే 150 కిలోమీటర్ల వరకు దూరం తగ్గుతుందని అధికారులు అంచనా వేశారు. దీని వల్ల సురుకు వేగవంతంగా రవాణా అవుతుందని, దీని వల్ల మరిన్ని పరిశ్రమలు వస్తాయని కేంద్రం చెబుతోంది.



## తెలుగు రాష్ట్రాల్లో దంచికొట్టిన వర్షం

ఆంధ్రప్రదేశ్ అల్లూరి జిల్లా పాడేరులో కురిసిన భారీ వర్షం

అటు తెలంగాణలోని సంగారెడ్డిలో వడ గండ్ల వాన

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
మంగళవారం 24 - 02 - 2026



## పాన్ ఇండియా 'సుడిగాడు'లో యానిమల్...!


అల్లరి నరేష్ హీరోగా రూపొందిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత రెండు వారాలుగా అల్లరి నరేష్ ఈ సినిమా ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా విడుదలై, ప్రమోషన్ కార్యక్రమాలు పూర్తి అయిన తర్వాత వచ్చే వారం నుంచి కొత్త సినిమా షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లుగా నరేష్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. కామెడీ సినిమాల కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు అల్లరి నరేష్ ఈ సినిమాతో థ్రిల్ చేసేందుకు వచ్చాడు. 12ఎ రైల్వే కాలనీ సినిమా హర్రర్ థ్రిల్లర్ అంటూ మొదటి నుంచి చెబుతూ వచ్చారు. పొలిమేర వంటి విభిన్న చిత్రాలను ప్రేక్షకులకు అందించిన అనిల్ రాసిన కథతో ఈ సినిమా రూపొందింది. నాని కాసర్గడ్డ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించడం ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ విషయం. ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! అల్లరి నరేష్ హీరోగా 12ఎ రైల్వే కాలనీ... 12ఎ రైల్వే కాలనీ సినిమాపై చాలా ఆశలు పెట్టుకున్న అల్లరి నరేష్ ప్రమోషన్ కార్యక్రమాల్లో చాలా యాక్టివ్‌గా కనిపించాడు. గత కొంత కాలంగా చాలా స్లోగా సినిమాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్ ఇక ముందు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద దడదడలాడిస్తాను అంటూ ప్రమోషన్ కార్యక్రమాల్లో, ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. ప్రేక్షకులు కోరుకున్నట్లుగా కామెడీ సినిమాలతో పాటు, అన్ని తరహా సినిమాలు, పాత్రలు చేయడం ద్వారా బిజీగా ఉంటాను అని హామీ ఇచ్చాడు. ముఖ్యంగా ఈ సినిమా ప్రమోషన్ సమయంలో అల్లరి నరేష్ ప్రముఖంగా సుడిగాడు సినిమా సీక్వెల్ గురించి స్పందించాడు. సుడిగాడు 2 సినిమాను చేయాలి అనేది చాలా కాలంగా అనుకుంటున్నామని చెప్పుకొచ్చాడు. ఇప్పటికే స్క్రిప్ట్ చర్చల దశలో ఉందని, దాదాపుగా 16 నెలల పాటు సుడిగాడు స్క్రిప్ట్ పై వర్క్ జరిగినట్లు అల్లరి నరేష్ చెప్పుకొచ్చాడు. వచ్చే ఏడాది సుడిగాడు 2 ఉండవచ్చు అని అల్లరి నరేష్ చెప్పారు. గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! సుడిగాడు సినిమా కథ విషయంలో... గతంలో ఒక వ్యక్తి సోషల్ మీడియాలో సౌత్ ఇండియన్ సినిమాల సీన్స్‌కు లాజిక్ ఉండదు అనే ఉద్దేశంతో సుడిగాడు సినిమాలోని ఒక సీన్ ను షేర్ చేయడం జరిగింది. అప్పుడు చాలా మంది అది ఒక పేరడీ మూవీ అని, దాన్ని లాజికల్‌గా చూడకూడదు అంటూ చెప్పడంతో ఆయన ఆ ట్వీట్‌ను డిలీట్ చేశాడు. సుడిగాడు సినిమాలో ఉండే పేరడీని నార్త్ ఇండియన్స్ అర్థం చేసుకోలేదు. అందుకే పాన్ ఇండియన్ సినిమాలు, ఉత్తరాదిన హిట్ అయిన సినిమాలను పేరడీ చేస్తూ కచ్చితంగా సుడిగాడు 2 ఉంటుంది అని అల్లరి నరేష్ అన్నాడు. దాంతో వారికి అప్పుడు కచ్చితంగా సుడిగాడు సినిమా యొక్క పేరడీ అర్థం అవుతుంది అన్నట్లుగా అల్లరి నరేష్ వ్యాఖ్యలు చేశాడు. సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? అల్లరి నరేష్ సుడిగాడు ఎప్పుడు..? 2012లో వచ్చిన సుడిగాడు సినిమా కథ చాలా విచిత్రంగా, వింతగా ఉంటుంది. ఇలాంటి కథతో సినిమా తీస్తారా అనే అనుమానం కలిగే విధంగా ఉంటుంది. ఏ మాత్రం లాజిక్ లేకుండా, కేవలం కామెడీ ప్రధానంగా సాగే సుడిగాడు సినిమాను ఇప్పటి తరం ప్రేక్షకులు ఏమేరకు ఆదరిస్తారు అనేది అనుమానమే. ఎందుకంటే ప్రస్తుతం కాలం పూర్తిగా మారింది, జెనరేషన్‌కు తగ్గట్లుగా కథలు, సినిమాలు రావాల్సిందే. పాత మూస పద్ధతిలో వచ్చే సినిమాలకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ తప్పడం లేదు. అందుకే సుడిగాడు 2 సినిమాను తీసుకు వచ్చి, అప్పటి మాదిరిగానే విచిత్రమైన, వింత లాజిక్ లేని కథను తీసుకు వస్తే జనాలు ఆదరిస్తారా అనేది అనుమానమే. అయితే ప్రయోగాత్మకంగా మీడియం బడ్జెట్ లేదా లో బడ్జెట్‌లో సినిమాను తీస్తే ఒక వర్గం ప్రేక్షకులు అయినా చూసినా పెద్దగా ఇబ్బంది లేదు. కనుక సుడిగాడు 2 సినిమా విషయంలో అన్ని విధాలుగా జాగ్రత్తలు అవసరం అనేది విశ్లేషకుల అభిప్రాయం. మరి అల్లరోడు ఫైనల్‌గా ఏ కథను ఓకే చేస్తాడో? సుడిగాడు మళ్లీ ఎలా వస్తాడో చూడాలి.

# సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..?



డీజే టిల్లులో హీరోగా చేసి సూపర్ హిట్ కొట్టిన సిద్ధు జొన్నలగడ్డ జర్నీ ఏమి సాఫీగా జరగలేదు. ముందు చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ వచ్చి సైడ్ రోల్స్ నుంచి విలన్ రోల్స్ అలా లీడింగ్ యాక్టర్ గా ప్రమోట్ అయ్యాడు. కృష్ణా అండ్ హిస్ లీల సినిమా ఓటీటీ రిలీజ్ అయ్యి సిద్ధుకి మంచి పాపులారిటీ తెచ్చింది. ఇక డీజే టిల్లుతో అతని క్యారెక్టరైజేషన్ అతని పంచుల ప్రవాహం నెక్స్ట్ లెవెల్ అనిపించింది. టిల్లు బోయ్ గా ఆడియన్స్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు సిద్ధు. ఆ సినిమా ఇచ్చిన బ్రేక్ తో టిల్లు స్క్వేర్ చేసి ఆ సినిమాతో కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు సిద్ధు. అప్పుడు ఉపేంద్ర.. ఇప్పుడు కాంతారా..? కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే.. కెరీర్ లో 100 కోట్ల సినిమా పడితే ఆ హీరో జోష్ ఎలా ఉంటుందో తెలుసు కదా.. అలానే సిద్ధు టిల్లు స్క్వేర్ తో తన మాస్ స్టామినా చూపించాడు. ఐతే ఆ తర్వాత మాత్రం అతని సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. జాక్ డిజాస్టర్ కాగా రీసెంట్ గా రిలీజైన తెలుసు కదా మిశ్రమ స్పందనతో సరిపెట్టుకుంది. థియేట్రికల్ రిలీజ్ లో సినిమా కొంతమంది బాగుందని అనగా.. మరికొంతమంది పెదవి విరిచారు. ఐతే రీసెంట్ గా డిజిటల్ రిలీజ్ తర్వాత కూడా సినిమాకు అదే రేంజ్ రెస్పాన్స్ వచ్చింది. %ూశ్రీంశీ =ఝు౧% - ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! తెలుసు కదా సినిమాలో సిద్ధు రోల్ నిజంగానే టిపికల్ గా అనిపిస్తుంది. ఐతే డీజే టిల్లు అదే ఆడియన్స్ అంతా టిల్లు రోల్ ని బాగా ఇష్టపడి ఆ తర్వాత అతను చేస్తున్న ఏ పాత్ర అయినా దాంతో పోల్చుకుంటున్నారు. అక్కడ రిజల్ట్ తేడా కొట్టేస్తుంది. తెలుసు కదా సినిమా సిద్ధు కాబట్టే డేర్ చేశాడన్న కామెంట్ ఉంది. ఐతే ఆడియన్స్ అతని నుంచి ఇంకా ఏదో ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. అతని మీద ఉన్న ఈ ఇష్టమే అతన్ని సాదాసీదా పాత్రల్లో చూడలేకపోతున్నారు అనేలా ఉం అంతకుమించిన ఎంటర్టైన్మెంట్.. అందుకే సిద్ధు కూడా నెక్స్ట్ రాబోతున్న సినిమాలతో డీజే టిల్లు కాదు అంతకుమించిన ఎంటర్టైన్మెంట్ ఇచ్చేందుకు రెడీ అనేలా ఉన్నాడు. బడాస్ తో పాటు మరో ప్రాజెక్ట్ సిద్ధు చేస్తున్నాడు ఈ రెండు సినిమాలు సిద్ధు ని ఇష్టప సినిమాలైనా సూపర్ సక్సెస్ ఇస్తాయా లేదా అన్నది చూడాలి. సిద్ధు మాత్రం సక్సెస్ తో ఉత్సాహాన్ని తెచ్చుకున్నా తన ఫెయిల్యూర్స్ ని లెసన్స్ గా తీసుకుంటూ నెక్స్ట్ సినిమాలకు ఎలా ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయాలి.. సూపర్ హిట్ సినిమాలు ఎలా అందిం

## ఎట్టకేలకు గుడ్‌న్యూస్ చెప్పిన రాజా సాబ్ టీమ్




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ది రాజా సాబ్. హర్రర్ మూవీస్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఎప్పుడో రిలీజవాల్సింది కానీ పలు కారణాల వల్ల ఎన్నో సార్లు వాయిదా పడుతూ ఆఖరికి జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ దగ్గర పడుతున్నప్పటికీ ఇంకా ఈ సినిమా ప్రమోషన్స్ ను మొదలుపెట్టకపోవడంతో ఫ్యాన్స్ టెన్షన్ పడుతూ వచ్చారు. అప్పుడు ఉపేంద్ర.. ఇప్పుడు కాంతారా..? ఈసారైనా చెప్పిన డేట్ కు సినిమా రిలీజవుతుందా లేదా అని అనుమానపడిన వారు కూడా ఉన్నారు. అయితే వారందరి అనుమానాలకు చెక్ పెడుతూ మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ ను అనౌన్స్ చేశారు. రాజాసాబ్ నుంచి ఈ ఫస్ట్ సింగిల్ ప్రభాస్ బర్త్ డే రోజునే రిలీజ్ కానుందని అన్నారు. కానీ తెలియని కారణాల వల్ల అప్పుడు ఆ సాంగ్ రిలీజవలేదు. నవంబర్ 23న రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ మళ్లీ తర్వాత కూడా అదుగో ఫస్ట్ సింగిల్ ఇదుగో ఫస్ట్ సింగిల్ అన్నారు తప్పించి ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. అయితే ఇప్పుడు మేకర్స్ రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ గురించి ఓ కీలక అప్డేట్ ఇచ్చారు. రాజా సాబ్ ఫస్ట్ సింగిల్ రెబల్ సాబ్ నవంబర్ 23వ తేదీన రిలీజ్ కానున్నట్టు చిత్ర యూనిట్ అధికారికంగా ఓ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేసింది. ఈ సాంగ్ లో ప్రభాస్ స్టైల్, రెబల్ సాబ్ స్వాగ్, రాజా సాబ్ వైబ్ తో పాటూ తమన్ మ్యూజికల్ మ్యాజిక్ కూడా ఉంటుందని డైరెక్టర్ మారుతి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! డిసెంబర్ 25 కల్లా ఫస్ట్ కాపీ రెడీ నవంబర్ 23న ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసి, ఆ తర్వాత వరుసగా మిగిలిన సాంగ్స్ ను కూడా రిలీజ్ చేయాలని, సినిమాను కూడా డిసెంబర్ 25 నాటికల్లా ఫస్ట్ కాపీని రెడీ చేసి, ఇకపై పూర్తి స్థాయి ప్రమోషన్స్ ను నిర్వహించి, రాజా సాబ్ ను గ్రౌండ్ లెవెల్ ఆడియన్స్ కు కూడా రీచ్ అయ్యేలా చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో మొత్తం 5 సాంగ్స్ ఉన్నాయని సమాచారం. మొదటి సారి ప్రభాస్ హర్రర్ కామెడీ జానర్ లో సినిమా చేస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించింది.



# ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..!

**ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది.**

మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ హీరోయిన్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆమె భారీ పారితోషికం తీసుకుంటున్న హీరోయిన్స్ జాబితాలో ముందు వరుసలో ఉంది. హిందీలో ఇంకా సరైన బ్రేక్ దక్కనప్పటికీ ఆమెకు వరుస సినిమా ఆఫర్లు వస్తున్నాయి. ఇక టాలీవుడ్‌లో మృణాల్ ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్. ఆమె వద్దకు వారానికి ఒక నిర్మాత వెళ్తూనే ఉన్నాడట. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న మృణాల్ ఠాకూర్ త్వరలోనే డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అదే కాకుండా అల్లు అర్జున్-అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాలోనూ మృణాల్ ముఖ్య పాత్రలో కనిపించబోతుంది. ఇక బాలీవుడ్‌లో ఈమె మూడు నాలుగు సినిమాలు చేస్తోంది. ఆ సినిమాలు వివిధ దశల్లో ఉన్నట్లు ఆమె సన్నిహితులు, మీడియా వర్గాల నుంచి సమాచారం అందుతోంది. 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..! మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా... ఇప్పుడు బిజీగా ఉన్న మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. తీవ్రమైన ఒడిదొడుల మధ్య కెరీర్ సాగించింది. 2012లో బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చిన మృణాల్ ఆ సమయంలో అరకొర పారితోషికంతో చాలా ఇబ్బంది పడింది. అయినా నిరుత్సాహం చెందకుండా మంచి ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే వచ్చిందట. బుల్లి తెరపై వచ్చిన గుర్తింపుతో సినిమా ఇండస్ట్రీలో 2014లో ఎంట్రీ ఇచ్చింది. హలో నందన్ అనే చిన్న మరాఠి సినిమాలో నటించడం ద్వారా మృణాల్ ఠాకూర్ వెండి తెరకు పరిచయం అయింది. 2014లో మూడు సినిమాలతో వచ్చినా ఏ ఒక్కటి మృణాల్‌కి కమర్షియల్ బ్రేక్ తెచ్చి పెట్టలేదు. అయినా కూడా హీరోయిన్‌గా తన ప్రయత్నాలు చేయడం మాత్రం మానలేదు. మొత్తానికి మృణాల్ ఠాకూర్ ఎక్కడ తగ్గకుండా ప్రయత్నాలు చేస్తూ వచ్చింది. సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? టాలీవుడ్, బాలీవుడ్‌లో బిజీ బిజీగా... సాధారణంగా ఒక హీరోయిన్ లేదా మరెవ్వరైనా ఒకటి రెండు ప్రయత్నాలు చేసి, కొన్ని సంవత్సరాల వరకు ప్రయత్నించి వెనక్కి తిరిగి వెళ్లి పోతారు. కానీ మృణాల్ ఠాకూర్ మాత్రం వరుస ఫెయిల్యూర్స్ వచ్చినా వెనక్కి తగ్గలేదు. అందుకు చాలా పెద్ద కారణం ఉందని ఇటీవల మృణాల్ ఠాకూర్ ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఇండస్ట్రీలో పట్టు వదలని విక్రమార్కుడిగా ప్రయత్నాలు చేయడానికి కారణం కసి, కోపం అంటూ తన అమ్మకు జరిగిన ఒక అవమానంను గుర్తు చేసుకుంది. బంధువుల్లో కొందరు మా ఫ్యామిలీని చాలా చిన్న చూపు చూసేవారు. ముఖ్యంగా ఒక సారి అమ్మ బంధువులు కారు ఎక్కేందుకు ప్రయత్నించిన సమయంలో తిరస్కరణకు గురి అయింది. అప్పుడే నాకు చాలా బాధ అనిపించింది. ఆ సమయంలోనే నేను అమ్మకు సముచిత గౌరవం దక్కే విధంగా చేయాలని నిర్ణయించుకున్నాను, అందుకే ఇండస్ట్రీలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కష్టపడి నిలిచాను అంది. మూవీ రివ్యూ : 12 ఏ రైల్వే కాలనీ సీతారామం సినిమాతో మృణాల్ స్టార్‌డం.. ఇప్పుడు తన ఫ్యామిలీ మొత్తంలో అత్యంత ఖరీదైన కారు ఉన్నది తనకే అని, అమ్మ ఇప్పుడు ఆ ఖరీదైన కారులో తిరుగుతూ ఉంటే చాలా గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్న ఫీల్ కలుగుతుంది అన్నట్లుగా మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయం వైరల్ అవుతోంది. మృణాల్ తన అమ్మపై ఉన్న ప్రేమతో, ఆమెను ఫ్యామిలీలో గర్వించే విధంగా చేయడం కోసం తాను చాలా కష్టపడింది. దాదాపు పదేళ్ల పాటు హిట్ లేకున్నా, ఆఫర్ల కోసం వెతుక్కుని మరీ మృణాల్ ఠాకూర్ సినిమాలు చేస్తూ వచ్చింది. తెలుగులో ఈమె సీతారామం చేసే వరకు హిందీలో చాలా సినిమాలు చేసినా కనీసం ఇండస్ట్రీ వర్గాల వారు ఈమెను గుర్తించే స్థాయిలో హిట్ పడలేదు. దాంతో మృణాల్‌కి కచ్చితంగా మంచి బ్రేక్ ఇచ్చిన సినిమా సీతారామం అంటారు. ప్రస్తుతం ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు ముందు ముందు ఆమెకు మరింత భారీ విజయాలను అందిస్తాయనే విశ్వాసం వ్యక్తం అవుతోంది.

## 'గర్ల్‌ఫ్రెండ్' ఎంగేజ్మెంట్ గురించి నాకు అనవసరం..!



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకు నేషనల్ క్రష్ రష్మిక మందన్నకు వివాహ నిశ్చితార్థం అయింది అని జాతీయ మీడియాలోనూ వార్తలు వచ్చాయి. వచ్చే ఏడాది ఆరంభంలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారు అని, ఇద్దరూ ఎంగేజ్‌మెంట్ రింగ్స్ పెట్టుకుని తిరుగుతున్నారు అని కూడా ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య రష్మిక మందన్న ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో చాలా మంది విజయ్ దేవరకొండ గురించి ప్రశ్నించిన సమయంలో ఆమె నవ్వుతూ, సిగ్గుపడుతూ మెలికలు తిరగడంతో మొత్తం విషయం అర్థం అయింది. ఇద్దరి మధ్య ప్రేమ మాత్రమే కాకుండా అంతకు మించి ఉంది, అది నెక్స్ట్ లెవల్‌కి వెళ్లబోతుంది అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ మధ్య కాలంలో రష్మిక, విజయ్ దేవరకొండ తరచు కలిసి కనిపించడం ద్వారా ఇద్దరి మధ్య రిలేషన్ పై క్లారిటీ వచ్చింది అనే విషయం తెల్సిందే. %ూశ్రీంశీ =ఝు౧% - ఆ కసి, కోపమే మృణాల్‌ని 10 ఏళ్లు నడిపించిందట..! ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాతో రష్మిక మందన్న... తాజాగా రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాలో హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. సినిమాకు కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో మంచి ఫలితం రాలేదు. కానీ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక మంచి ప్రయత్నం, ఒక అమ్మాయి జీవితంలో ఎదుర్కొంటున్న పరిస్థితులను గురించి చక్కగా చూపించారు అంటూ చాలా పాజిటివ్ రివ్యూలు వచ్చాయి. చూసిన కొందరు ప్రేక్షకులు కూడా పాజిటివ్‌గా రెస్పాన్స్ ఇచ్చారు. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తే హీరోగా దీక్షిత్ శెట్టి నటించిన విషయం తెల్సిందే. అతడి నటన సైతం ఆకట్టుకుంది. అతడి యొక్క చూపులతో పాటు, అతడి యొక్క యాక్టింగ్ విషయమై చర్చ జరిగింది. ఇప్పుడు అతడు బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యాడు. ఆ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో దీక్షిత్ పాల్గొంటున్నాడు. %ూశ్రీంశీ =ఝు౧% - సిద్ధు ఇష్టమే ఇబ్బంది పెట్టేస్తుందా..? హీరో దీక్షిత్ శెట్టి ఇంటర్వ్యూలో... బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి సినిమా ప్రమోషన్‌లో భాగంగా దీక్షిత్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రష్మిక మందన్న గురించి స్పందించాడు. ఆసమయంలోనే ఇంటర్వ్యూ హోస్ట్ అందరిలో ఉన్న ప్రశ్న అయిన రష్మిక మందన్న ఎంగేజ్‌మెంట్, ఆమె ప్రేమ వ్యవహారం గురించి ప్రశ్నించారు. దాంతో దీక్షిత్ ఆ సమయంలో సమయస్ఫూర్తితో స్పందించాడు. రష్మిక మంచి నటి, ఆమెతో సినిమా షూటింగ్ సమయంలో కేవలం సినిమాల గురించి మాత్రమే మాట్లాడటం జరిగేది. ఎప్పుడు కూడా ఆమె యొక్క పర్సనల్ విషయాలను గురించి అడగలేదు. ఎప్పుడూ నేను ఆమె ప్రేమ వ్యవహారం గురించి ప్రశ్నించలేదు. కనుక నాతో గర్ల్‌ఫ్రెండ్ గా నటించినప్పటికీ ఆమె ప్రేమ వ్యవహారం గురించి తెలియదు అన్నాడు. అయినా అలాంటి విషయాలు నాకు అనవసరం అన్నట్లుగా దీక్షిత్ చాలా సైలెంట్ గా సమాధానం ఇవ్వకుండా తప్పించుకున్నాడు. %ూశ్రీంశీ =ఝు౧% - మూవీ రివ్యూ : 12 ఏ రైల్వే కాలనీ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లి... రష్మిక మందన్న యానిమల్, పుష్ప, ఛావా సినిమాలతో పాన్ ఇండియా రేంజ్ లో మంచి గుర్తింపు దక్కించుకుంది. ఈ ఏడాది లో వచ్చిన సినిమాలతో ఆకట్టుకుంది. సల్మాన్ ఖాన్ తో చేసిన సికిందర్ సినిమా తీవ్రంగా నిరాశ పరిచిన కూడా ఆ సినిమా రష్మిక ఆఫర్లను తగ్గించలేక పోయింది. మొత్తానికి హీరోయిన్‌గా రష్మిక మందన్న బాలీవుడ్‌తో పాటు, అన్ని భాషల ఇండస్ట్రీలోనూ బిజీ బిజీగా సినిమాలు చేస్తోంది. ఒక వైపు పెద్ద హీరోలతో, వందల కోట్ల బడ్జెట్ సినిమాలు చేస్తూనే మరో వైపు నటిగా తనను తాను నిరూపించుకోవడం కోసం ఇలా గర్ల్‌ఫ్రెండ్ తరహా సినిమాలు చేస్తోంది. వచ్చే ఏడాది పెళ్లి చేసుకోబోతున్న నేపథ్యంలో రష్మిక సినిమా ఎంపిక కాస్త తగ్గించిందనే వార్తలు వస్తున్నాయి. అందుకే ఈమె చేతిలో కొత్త సినిమాలు ఎక్కువ లేవు. పెళ్లి తర్వాత చిన్న గ్యాప్ తీసుకుని రష్మిక మరిన్ని సినిమాలు చేస్తుందేమో చూడాలి.